# ఎర్ర పడగ

శ్రీ గుమ్మా ప్రసన్నకుమార్

దుమ్ము లేపుకుంటూ వచ్చి ఆగింది బస్సు. రోడ్డు వారగా దిగి చుట్టూ చూసేడు నరసింహం. కండక్టరు చూపించిన దారివేపు కాళ్ళు నడిచేయి.

చిక్కని చీకటి ఆహ్వానిసోంది. చల్లటి గాలి మందంగా వీస్తోంది దూరంగా నక్కల ఊళలు. గొల్లవాళ్ళ లొల్లాయి పదాలతో కలిసి కలగా పులగమవుతున్నాయి.

రేడియం డయలు వంక చూసేడు. ఎనిమిది గంటలకు పదినిముషాలు తక్కువ చూపెడుతోంది గుండెల్ని పిండిచేసే ఆలోచనలు వస్తూంటే, వణుకుతూ నడవసాగేడు. తండ్రి మాటలు జ్ఞాపకాని కొచ్చేయి. వీర్రాజు ఎదురుగా నిలిచి నట్లయింది. ఒళ్ళు వేడెక్కింది. ఆవేశంగా పిడికిలి బిగించేడు ఒంట్లో ఉన్న రక్తమంతా కళ్ళల్లో గూడు కట్టి నట్లుంది మొలలో వున్న కత్తిని తడువుకున్నాడు ఇడియట్ చంపి పారేస్తాను. ఎవరనుకున్నావో పళ్ళుబిగపెటిఅనుకున్నాడు అంతలోనే కళ్ళంట నీళ్ళు గిరగిరా తిరిగి బుగ్గల మీంచిజారి చొక్కాలో ఇంకిపోయాయి జేబులోంచి రుమాలు తీసి కళ్ళు తుడుచుకున్నాడు. తండ్రి చనిపోతూ చెప్పిన ఆఖరి మాటలు పదే పదే గిర్రున తిరుగుతున్నాయి. మనసు రెండు రోజుల వెనక్కి జరిగి అక్కడోక్షణం ఆగి చూసింది

నరసింహం ఆ రోజు తొందరగానే ఆఫీసు నుండి వచ్చేడు గేటు తీసి ఇంటిలోనికి అడుగు పెడుతుంటే, లోనుండి డాక్టరు వస్తున్నాడు. అయనకి తోవ యిచ్చి, వెనకాలే నడిచేడు రిక్షా పిలిచేడు. డాక్టరు రిక్షాలో కూర్చున్నాడు

డాక్టర్ పిలిచేడు రిక్షా కదులుతుంటే

ఏం అన్నట్లు చూసేడు డాక్టరు

నాన్నగారికి ఎలావుంది ?

ప్చ్ పెదవి విరిచేడు. తగిన వైద్యం సకాలంలో జరగలేదు. నా ప్రయత్నం నేనూ చేస్తున్నాను కానీ నాకు నమ్మకం లేదు పోనీ వోయ్ రిక్షా మళ్ళీ రేపొస్తాను నరసింహం.

రిక్షా కదిలింది

ఒక్క నిముషం వరకూ తేరుకోలేక పోయాడు నరసింహం

గబ గబా లోపలికి పరుగెత్తేడు. మంచం దగ్గరగా నడిచేడు. నాన్నా, పిలిచేడు, ఆయన మొహంలోకి చూస్తూ.

తండ్రి చేసిన సైగతో మంచంమీద ఒక ప్రక్కగా కూర్చున్నాడు.

కొంచెం మంచి నీళ్లియ్యి సింహం గొంతు నూతిలోంచి వచ్చినట్లంది. నరసింహం ఇచ్చిన మంచి నీళ్ళు తాగి ఒక్క క్షణం కనులు మూసుకుని, సింహం పిలిచేడు.

ఏం నాన్నా

ఆయాసంగా అన్నాడు. నాయనా చిన్న మాట చెప్పాలని ఎన్నాళ్ళనుండో అనుకుంటు న్నాను. ఇవాళ చెప్పకపోతే, అది నాలోనే ఉండి పోతుందేమో !

మరోలా చెప్పాలంటే ఇంతవరకూ నా పగని గుండెల్లో దాచుకున్నాను. సింహం. నీకు తెలియదు. నేను ఎంత బాధ పడు తున్నాను వాడు....వాడు ఆ వీర్రాజు ముసలాయన ఆవేశంగా లేవబోయాడు. దగ్గు తెర వచ్చి మాటలు నాపేసింది. ఆయాసంతో కళ్ళు మూసుకున్నాడు.

చేత్తో ఆయన గుండె మీద నెమ్మదిగా రాస్తూ అన్నాడు నరసింహం ఆవేశ పడకండి నాన్నా నెమ్మదిగా పడుకోండి గాభరాగా వుందతనికి.

ముసలాయన నెమ్మదిగా కళ్ళు తెరిచేడు. నరసింహం చేతిని తన చేతుల్లోకి తీసుకు న్నాడు. సింహం పిల్చేడు

నరసింహం ముందుకు వంగి ఆయన కళ్ళల్లోకి చూసేడు.

నాకోమాట ఇవ్వాలి సింహం ఇవ్వగలవా ?

ఏ పనైనా చేస్తాను నాన్నా దుఃఖం ముంచుకుని వచ్చింది నరసింహానికి.

వాడు. ఆకిరాతకుడు! వీర్రాజు మీద పగ తీర్చుకో సింహం మనల్ని, మనకుటుంబాన్ని నాశనం చేసేడు వీర్రాజు ఆవూర్లో మకుటం లేని మహారాజు చేసే అన్యాయాలకీ, దురంతాలకీ అంతుండేది కాదు. నాతో నెమ్మదిగానే మాట్లాడేవాడు స్నేహ పూర్వకమైన చిరు నవ్వు నవ్వేవాడు. అలాంటివాడు నాయింటికి కూడా నిప్పు పెడతాడని అనుకోలేదు సింహం నీకు అప్పటికి అయిదు సంవత్సరాలుంటా యేమో ! ఆ రోజు అప్పుడే పొలంనుండి వచ్చాను. తలుపులు బార్లా తీసున్నాయి. మంచం మీద కొన ఊపిరితో వుంది రత్నం మీ అమ్మ ఆత్మహత్య చేసుకుంది. చచ్చి పోయా. వీర్రాజు తనకి చేసిన అన్యాయానికి, పతితనై బతకలేక ఆత్మహత్య చేసుకున్నా నని చెప్పింది. నాకు ఒళ్ళు దహించుకు పోయింది. పగ తీర్చుకునేందుకు అవకాశం కోసం నిరీక్షిస్తుంటే, ఒక రోజు పోలీసు లొచ్చి అరెస్టు చేశారు. ఏదో నేరం మోప బడింది. ఇది కూడా వీర్రాజు పనులలో ఒక టని గ్రహించటానికి ఎక్కువ సేపు పట్టలేదు సాక్ష్యం వ్యతిరేకంగా వుంది. కాని అంతే ! న్యాయం. ధర్మం నిద్దరపోతూంటుంది ఒక్కొక్కసారి ఇరవై సంవత్సరాల జైలు శిక్ష వేశారు హత్యా నేరానికి. నిన్ను అత్తయ్య తీసుకుని వెళ్ళింది జైలులో ఉంటూండగానే నా ఆరోగ్యం క్షీణించసాగింది. ఐదు సంవత్స రాలు తగ్గించి విడుదల చేసేరు నీ దగ్గరకే చేరుకున్నాను కానీ నా పగ తీర్చుకొనేందుకు అశక్తుడనయ్యాను వాడు వాడు వీర్రాజుని చంపేయాలి ఒక్క పోటు ఒకే పోటు అబ్బా గుండె పట్టుకున్నాడు.

స్థిరంగా అన్నాడు నరసింహం నాన్నా మీ మాట తీరుస్తాను నాన్నా వాణ్ణి చంపేస్తాను చేతిలో చెయ్యి వేశేడు.

ముసలాయన తృప్తిగా కొడుకు కళ్ళల్లోకి చూసేడు.

మూడోనాటికి ఆ కనులు మళ్ళీ తెరుచు కోలేదు.

గాలి పెద్దదయింది శబ్దం చేస్తూ వీస్తోంది టైము చూసేడు. తొమ్మిదీ నలభై నడక వేగం హెచ్చించేడు.

ఆకాశం మసి పూసినట్లుంది. మిణుకు. మిణుకు మంటున్న చుక్కలు ఆ నలుపులో ఇంకిపోయాయి. చిన్న ముసురుతో మొదలైన వాన పెద్దదయింది. మర్రిచెట్టు ఆశ్రయ మిచ్చింది ; నరసింహానికి. విసుగ్గా సిగరెట్టు వెలిగించాడు రెండు దమ్ములులాగి కుదురుగా నిల్చున్నాడు.

వర్షం తగ్గింది

(తరువాయి 24వ పేజీలో)

## ఎర్ర పతగ

(10వ పేజీ తరువాయి)

మళ్ళీ నడక సాగించేడు కప్పల బెకబెకలు కీచురాళ్ళ ధ్వనులు ఆ ప్రాంతాన్ని హోరెత్తిం చేస్తున్నాయ్.

ఓహోయ్ వెనుకనుండి పిలుపు వినబడింది

ఆగి వెనక్కి తిరిగి చూసేడు నరసింహం

పరుగెత్తుకుంటూ వస్తున్న ఆకారం దగ్గర పడింది. ఏమిటి ? అడిగేడు నరసింహం.

నిప్పుపెట్టె ఉందా !

ఇచ్చేడు

ఎందాక ? అడిగేను అతను

చెప్పేడు

ఎవరింటికి ? కుతూహలంగా అడిగేడు

సుబ్బాపూరి వాడవేనా ? ఎదురు ప్రశ్న వేసేడు నరసింహం.

ఆఁ

ఒక్కక్షణం ఆగి :అన్నాడు నరసింహం నీకు వీర్రాజు తెలుసా ?

తలూపేడు అతను

ఇల్లు చూపెడతావా ? ఊఁ

ఏం పని ? చుట్ట పారేస్తూ అడిగేడు అతను.

నరసింహం మాట్లాడలేదు. అతని పిడికిలి బిగించుకు పోతోంది. కోపం మనిషిని వణికించేస్తోంది. అడుగులు ఆవేశంగా పడు తున్నాయి.

చెప్పలేదు రెట్టించాడు అతను

మానాన్నకి ఏదో కసిగా చెప్పబోయాడు నరసింహం.

అహఁ ఏం లేదు చిన్న పని వుంది

ఏం పని ?

మాట్లాడాలి

చిన్న శబ్దం చేస్తూ నవ్వేడు అతను.

ఏం ? ఎందుకు నవ్వుతున్నావ్ ? అడి నరసింహం

వాడితో మాట్లాడలేవు

ఏం ?

అంతే

చూస్తాను ఇల్లు చూపెట్టు.

అదుగో అమేడే

ఇద్దరూ గేటు తీసి లోపల ప్రవేశించేరు. బయట. లోపల గాఢాంధకారంగా ఉంది. రెక్కలు టపటపా కొట్టుకుంటూ గుడ్లగూబ వికృతంగా నవ్వింది. కిర్రుమంది ద్వారం. ఇద్దరూ లోపల ప్రవేశించేరు.

లైటు లేదు అన్నాడతను కొవ్వొత్తులు తెస్తాను. అక్కడే నిల్చో కొవ్వొత్తులు తెచ్చిడు వెలిగించేడు.

నరసింహానికి ఏదో ఆలోచన వచ్చింది. అడిగేడు నువ్వీ ఇంట్లో వాడివేనా ?

అవును

వర్షం మళ్ళీ మొదలైంది. పెద్ద గాలి వేసింది. కిటికీ రెక్కలు టపటపా కొట్టు కున్నాయి. దీపం ఆరిపోయింది. గాఢాంధ కారం.

వీర్రాజు ఇంట్లో లేడా ? లైటరు వెలిగిస్తూ అడిగేడు నరసింహం

లేనట్టుంది

ఎప్పుడొస్తాడు ?

ఏమో నువ్వు పడుకో వస్తే లేపుతాను.

తెల్లవారింది పొలానికి పోతున్న లచ్చన్న ఎదురుగా కనబడిన దృశ్యాన్ని చూసి అదిరిపోయాడు నరసింహం వీర్రాజు బంగళా గేటు దగ్గర పడివున్నాడు చలనం లేదు మెడమీద చిన్నగాట్లు కనుగుడ్లు పైకొచ్చేసి శూన్యంలోకి చూస్తున్నాయి అంతే లచ్చన్న వెనక్కి పరుగెత్తేడు ఆయాసపడుతూ ఊళ్ళో వార్త అందించేడు చచ్చి దయ్యమై తిరుగుతున్న వీర్రాజు మరో మనిషిని చంపేసినాడు.